నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
2 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

### సంక్షేమం.. అభివృద్ధిలో

# జిల్లా ముందంజ




- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి
- పారదర్శక పాదన అందిస్తున్న ప్రభుత్వం
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- మహానుభావుల త్యాగాలను స్మరించుకుందాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు పారదర్శకంగా సమర్ధవంతంగా అందించేందుకు కృషి చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం ఉదయం 68వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పెరేడ్ కమాండర్ రాఘవేంద్ర రావు ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ దళాలు మార్చిఫాస్ట్ నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై వీ ఎస్ బీ జీ పార్ధసారధి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అడిషనల్ ఎస్పీలు కే.సుప్రజ, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు(క్రైమ్), శాసన మండలి సభ్యులు కే.ఎస్.లక్ష్మణ్ రావు, చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫా, మద్దాలి గిరిధార రావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందేశమిస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ప్రాణ త్యాగంతో 1953 వ సంత్సరంలో అక్టోబరు 1 తేదీ న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, భాషా ప్రాతిపదికన తెలుగు మాట్లాడు వారి కొరకు దేశములో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా గుర్తింపు పొంది 1956వ సంత్సరము నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు కారణభూతులైన మహానుభావులందరికీ నమస్సుమాంజలి సమర్పిస్తున్నాని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసు కుంటున్నామన్నారు. జిల్లాలో శాఖల వారీగా అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ **మిగతా 3వ పేజీలో**









### అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందించడమే

# వికాస్ హాస్పటల్ లక్ష్యం

- వెల్లడించిన పలువు డాక్టర్లు
- అధునాతనం వసతులు కల్పించడం అభినందనీయం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని





**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పట్టణంలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించడానికి వికాస్ హాస్పిటల్స్ కృషి చేస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని అన్నారు. అధునాతన వసతులతో గుంటూరు నగరంలో ఏర్పాటుచేసిన వికాస్ హాస్పిటల్స్ ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ ఉదయం 10:52 గంటలకు తమ చేతుల మీదుగా ఈ హాస్పిటల్ ను ప్రారంభించటం ఎంతో సంతోషకరంగా ఉందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య మంత్రి విడదల రజిని అన్నారు అంగరంగ వైభవంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజిని , **మిగతా 3వ పేజీలో**



### ఘనంగా కాపు హాస్టల్

# ప్రారంభోత్సవం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్**

గుంటూరు నగర శివారు గోరంట్ల ప్రాంతంలో కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రఘుపతి వెంకటరత్నం నాయుడు కాపు హాస్టల్ భవనం ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర, జిల్లా నుంచి పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. కాపు విద్యార్థుల వసతి కోసం భవన నిర్మాణం **మిగతా 3వ పేజీలో**

## ఆయుష్ గ్రామంలో ఆయుర్వేద డే వారోత్సవాలు



నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని ములకలూరు ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య మేళ డాక్టర్ ఎం బి రాజేంద్ర కుమార్ కమిషనర్, డాక్టర్ పద్మ జాతి ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారము గ్రామంలో ఆయుర్వేద డే నిర్వహించి సుమారు 45 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం పైన అవగాహన సీజనల్ వ్యాధుల పైన అవగాహన సదస్సు నిర్వహించి దినచర్య రుతు చర్య యొక్క ప్రాముఖ్యత వాటి నియమాలు తెలియపరచి ఆహార విహార నియమాలు తెలియపరిచి వ్యక్తిగత పరిశుభ్రత పరిసర పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుఖాని,మహాలక్ష్మి, దిలీప్ కుమార్ టీచర్ ఆశాకార్యకర్త మరియమ్మ, గంగమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త మృతికి యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఘన నివాళి



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త మృతికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఘనంగా నివాళులర్పించారు. నరసరావుపేట ప్రాంతానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త గుమ్మడి నాగయ్య ఆకస్మిక మృతి చెందారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నాగయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ, కోడెల కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో యువనేత డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొన్నారు. ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం స్వామి వారి ఆశీస్సులు అందుకుంటూ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బి

# సత్తెనపల్లిలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు







సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగమే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని నేటితరం యువత అందిపుచ్చుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ నాయకు లు చల్లంచర్ల సాంబ శివరావు, రూరల్ మండలం అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, పక్కాల సూరి బాబు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు, నాయకులు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో...**

పట్టణంలోని రఘురాం నగర్ రఘురాం నగర్ లో ఉన్న కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, తాలూకా సెంటర్లో ఉన్న శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, నాయకులు జవ్వాది రామ్మోహన్రావు, నోముల వెంకటరమణ, గన్నమనేని శ్రీనివాసరావు, జింక లోకేశ్వరరావు, ఆదామ్, శివ ప్రసాద్, యక్కల సుబ్బారావు, బుడగాల సుబ్బారావు, జానీ ఖాజా వలి, చుక్కపల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు.

**జై భీమ్ పార్టీ ఆధ్వర్యంలో...**

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసి మహనీయుడు పొట్టి శ్రీరాములు అని జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. తాలూకా, గాంధీ బొమ్మల సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన, నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావు, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, చిన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి మండలంలో చిరువ్యాపారులకు అందని ముద్ర రుణాలు..?




కారంపూడి, మేజర్ న్యూస్: చిరువ్యాపారులకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలన్న ఉద్దేశంతో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ ముద్ర పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ముద్ర యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటీ అంటే స్వాశక్తిగా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి చిరువ్యాపారులకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో యాభై వేల నుండి పది లక్షల వరకు రుణాలు అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ముద్ర పథకాన్ని ప్రవేశపెట్టింది. కారంపూడి మండలంలో బ్యాంకు అధికారులు చిరువ్యాపారులకు ముద్ర రుణాలు అందించడంలో కొంత నిర్లక్ష్యం వహిస్తున్నరన్న మాట అక్షరసత్యంగా చెప్పవచ్చు. కారంపూడి మండలంలో స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సి.జి. బి కారంపూడి, సి.జి.బి ఒప్పిచర్ల, పేదకొదమగుండ్ల బ్యాంకు లు ఉన్నాయి. కారంపూడి ఎస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ ఇటీవల చిరువ్యాపారుల వద్దకు వెళ్లి ముద్ర గురించి చెప్పి ఆ బ్యాంకుకు సంబంధించిన ఖాతాదారులకు ముద్ర రుణాలను అందిస్తుంటే కారంపూడిలోని యూనియన్ బ్యాంకులో ముద్రరుణం పొందాలంటే ముందు బ్యాంకు మేనేజర్ చుట్టూ ఆధార్ కార్డు, పాన్ కార్డు పట్టుకొని ప్రదక్షనలు చేయాలి. తీరా పది, పదిహేను రోజులు తిరిగాక ముద్రరుణం కోసం కోసం వచ్చినవారికి కుంటిసాకులు చెప్పి కేంద్ర ప్రభుత్వ రుణాలను కూడా చిరువ్యాపారులకు అందించలేకపోతున్నారు ఈ బ్యాంకు మేనేజర్. అంతేకాకుండా కొంతమంది ఏజెంట్లను పెట్టుకొని ఏజెంట్ల ద్వారా మేనేజర్ కు ఇష్టమైన వారికీ ముద్రరుణాలు, ఇతర రుణాలు అందిస్తున్నరన్న ప్రచారం కూడా కారంపూడి మండలంలో జోరుగా వినబడుతుంది. ఇక్కడ యూనియన్ బ్యాంకులో ఖాతాదారులకు సరైన గౌరవం కూడా లభించడం లేదని ఖాతాదారుల పట్ల ఇక్కడ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొందరు ఖాతాదారులు వాపోతున్నారు. ఇక మిగిలిన బ్యాంకులు చైతన్య గోదావరి బ్యాంకులు ఇక్కడ కూడా కేంద్రప్రభుత్వ పథకాలను ఇక్కడ బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని కేవలం బ్యాంకు సిబ్బందికి, అధికారులకు చనువుగా ఉండేవారికే మాత్రమే రుణాలు అందుతున్నాయన్న విమర్శలు ఇక్కడ వినిపిస్తున్నాయి. నిజంగా ముద్రరుణం పొందాలి అంటే వ్యాపారాలు నెలకొల్పి ఉండాలి అంతేకాకుండా వారికీ బ్యాంకు అకౌంట్ కూడా తప్పనిసారి కేంద్రప్రభుత్వం చిరువ్యాపారులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ముద్రపథకాన్ని ప్రవేశపెడితే కారంపూడి యూనియన్ బ్యాంకు, మరికొన్ని బ్యాంకుల అధికారులు ముద్రపథకం చిరువ్యాపారులకు అందించకుండా ధనికులకు ప్రోత్సాహం అందిస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఏది ఏమైనా కారంపూడి మండలంలో ఒక వైపు ఎస్.బి.ఐ బ్యాంకు చిరువ్యాపారులను పిలిచి మారి రుణాలు అందిస్తుంటే యూనియన్ బ్యాంకు మాత్రం అధికారి మాత్రం ఖాతాదారులను, చిరువ్యాపారులను తన చుట్టూ తిప్పుకుంటూ వారికీ రుణాలు అందించకుండా మొండి చేయి చూపుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదవర్గాలకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి. శివశంకర్ చొరవచూపి చిరువ్యాపారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇలాంటి బ్యాంకు అధికారుల పై చర్యలు తీసుకొని పేదవర్గాలకు రుణాలు అందేలా చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు వెలకట్టలేనివి



**యువ నేత డాక్టర్ కోడెల శివరాం**

సత్తెనపల్లి మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తెలుగువారి ఆత్మగౌరవ రక్షణకు పొట్టి శ్రీరాములు చేసిన సేవలు వెలకట్టలేనివని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరా మన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముప్పాల మండలం చాగంటి వారి పాలెం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, దేశభక్తుల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ నాడు అకుంఠిత దీక్షతో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఉద్యమించిన పొట్టి శ్రీరాములు ఎందరికో ఆదర్శనీయమని ఆయన ఆశయాల కొనసాగింపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## దళితులను ఉన్నత స్థాయిలో చూడాలన్నదే పవన్ తపన

### అణగారిన వర్గాలకు, నిమ్న కులాలకు అండగా జనసేన

### జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా దళితులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని , దళితులను అత్యున్నత స్థాయిలో చూడాలని జనసేనాని పవన్ కల్యాణ్ ఎప్పుడూ తపన పడుతుంటారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి నేతృత్వంలో రాష్ట్ర రెల్లి యువ నేతలు సోమి ఉదయ్ తదితరులు బుధవారం ఆయనను పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజల్లోనూ ప్రధానంగా అట్టడుగు వర్గాల ప్రజల్లో ఉన్న అమాయకత్వాన్ని , అవగాహనా రాహిత్యాన్ని ఆసరా చేసుకుని కొంతమంది రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇక గతంలో ఏ నాయకుడు , ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి , వైసీపీ ప్రభుత్వం దళితులను దగా చేసిందని ధ్వజమెత్తారు. దళితుల సంక్షేమం కోసం , దళిత బిడ్డల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సుమారు 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి దళితుల జీవితాలతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెలగాటమాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రంలో దళితులను ఏ విధంగా అణచివేస్తున్నాడో ,వారిపై ఎంతటి భౌతిక దాడులకు పాల్పడుతున్నాడో వైసీపీ నేత ఒక దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ సంఘటనే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. అణగారినవర్గాలకు , నిమ్న కులాలకు జనసేన అండగా నిలుస్తుందని ఎవరూ కూడా అధైర్య పడవద్దన్నారు. ఇక అసెంబ్లీ సాక్షిగా పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను జగన్ రెడ్డి అలవాటుగా మరచిపోయాడని ఎద్దేవా చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై పోరాడేందుకు జనసేన పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. పవన్ కల్యాణ్ తాను రెల్లి కులాన్ని స్వీకరిస్తున్నానని ఎప్పుడైతే ప్రకటించారో అప్పటినుంచి రెల్లి జాతికి గౌరవం , విలువ మరింత పెరిగాయని రెల్లి యువ నేత సోమి ఉదయ్ అన్నారు. ప్రతీ రెల్లి గుండెలో పవన్ కల్యాణ్ శాశ్వత స్థానాన్ని సంపాదించారన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సైతం తాము సిద్ధంగా ఉన్నామని సోమి ఉదయ్ అన్నారు మనోహర్ ని కలిసిన వారిలో నరసింహ, గుర్రాల ఉమ తదితరులున్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం ఆంధ్రావతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని హిందూ కాలేజీ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీ రాములు విగ్రహానికి యం.యల్.ఎ మద్దాలి గిరిధర్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం ఏకంగా 56 రోజుల పాటు నిరాహారదీక్ష చేసి, తన ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించారని తెలియచేశారు. మొదటి నుండి గాంధీ భావాలకు ప్రభావితమై, ఆయన మార్గం అయిన అహింసా మార్గంలోనే నడిచారని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీ సాదు ఉమా మహేశ్వరీ రాజేష్, వై.యస్.ఆర్.సి.పి నాయకులు దుర్గా ప్రసాద్, మొగిలి సతీష్ కుమార్, ఆర్యవైశ్య ప్రముకులు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు హాస్టల్ ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అభినందనీయమని కార్యక్రమ నిర్వాహకులు విజయ్‌ను పలువురు అభినందించారు. అన్ని జిల్లాల్లో ఇదేవిధంగా కాపు హాస్టల్ భవనాలను నిర్మించాల్సిన అవసరం ఉందని, అందరం ఐక్యంగా నిర్మాణాలకు చేయూత ఇవ్వాలని కాపు నేతలు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, జి డి సి సి బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, గుంటూరు రూరల్ మండలం జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు, మిర్చి డైరెక్టర్ ఇంద్ర, జనసేన పార్టీ నాయకులు ఆమంచి స్వాములు, మాజీ మంత్రి శనక్కాయల అరుణ, డాక్టర్ ఉమా శంకర్, కార్పొరేటర్ సమతా చంద్రశేఖర్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ప్రముఖ సివిల్ ఇంజనీర్ తిరుమలశెట్టి సుధీర్ కుమార్, గోరంట్ల మాజీ సర్పంచ్ ఎర్రం శెట్టి వేణుగోపాల్, గ్రామ మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, ప్రవీణ్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ ప్రవీణ్ కుమార్(పెదపలకలూరు) తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9 వరకు ఓటర్ల జాబితా అభ్యంతరాలు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కు సంబంధించి అక్టోబర్ 27వ తేదీన విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా పై డిసెంబర్ 9 వ తేదీ వరకు క్లైములు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించడం జరుగుతుందని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి. రాజాకుమారి, అడిషనల్ ఎస్పీలు సుప్రజ, నచ్కేత్ సేల్కే, డి ఆర్ ఓ కే.చంద్రశేఖర రావు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున డాక్టర్ తాతా సేవా కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి, బహుజన సమాజ్ పార్టీ తరపున చిరుతనగండ్ల వాసు గారు, గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఇన్ చార్జ్ , డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బిళ్ళా సునీల్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్ చార్జ్ , తెలుగుదేశం పార్టీ తరపున కంచర్ల శివరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కు సంబంధించి అక్టోబర్ 27వ తేదీన విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా పై డిసెంబర్ 9 వ తేదీ వరకు క్లైములు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించడం జరుగుతుందని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఈవియం లు, వీవీప్యాట్ లు ఫస్ట్ లెవెల్ చెకింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సజావుగా జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 4,365 బ్యాలెట్ యూనిట్లు, 3,525 కంట్రోల్ యూనిట్లు అలాగే 3,973 వీవీప్యాట్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అందులో 43 బ్యాలెట్ యూనిట్లు, 28 కంట్రోల్ యూనిట్లు, 17 వీవీప్యాట్లు యూనిట్లు రిజెక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ అయిన 7 రోజుల లోపు వాటిని తయారీ సంస్థ అయిన బెల్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, గుంటూరు ఆర్డిఓ పి.శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ఇంచార్జ్) శ్రీనివాస్ , డీసీపి కోటయ్య, ఈఆర్ఓ లు, ఏఈఆర్ ఓలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందించడమే వికాస్ హాస్పటల్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జలవనరుల శాఖ. మంత్రి అంబటి రాంబాబు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ% అర్బన్ డెవలప్మెంట్ శాఖా మంత్రి అదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మొదలగు వారితో పాటు రాజ్యసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్, డిప్యూటీ మేయర్లు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మెన్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు అధికారులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రాయపాటి సాంబశివరావు, నక్కా ఆనందబాబు, మాకినేని పెదరత్తయ్య, ధూళిపాళ్ళ నరేంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, రాయపాటి శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, వై.వి. ఆంజనేయులు, బి. రామాంజనేయులు, కోవెలమూడి నరేంద్ర, దేగల ప్రభాకర్ రావు, నజీర్ అహ్మద్, అబ్బూరి మల్లి తదితరులు పాల్గొని వికాస్ హాస్పిటల్స్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఇతర ప్రముఖులు మాట్లాడుతూ "ప్రజలందరికీ అందుబాటులో అత్యుత్తమ వైద్యం అందించాలి" అనే ఆశాభావం వ్యక్తం చేశారు, వికాస్ హాస్పిటల్స్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని హాస్పిటల్ మేనేజ్మెంటుకు, డాక్టర్ల బృందానికి, వివిధ శాఖల్లో పని చేస్తున్న వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వికాస్ హాస్పిటల్స్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళ రామచంద్ర రావు మాట్లాడుతూ "పెద్ద పెద్ద నగరాల్లో లభించినట్లే, మన గుంటూరులో కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో, లేటెస్ట్ టెక్నాలజీతో, అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ డిపార్ట్మెంట్స్తో వైద్య సేవలు అందించడానికి వికాస్ హాస్పిటల్స్ కృషి చేస్తుందని చెప్పారు , 100 పడకల వికాస్ ఆసుపత్రిలో అపార నైపుణ్యం, అసమాన ప్రతిభతో పాటు అనుభవ జ్ఞులైన డాక్టర్ల బృందం, సామాన్యులకు శ్రద్ధతో కార్పొరేట్ వైద్యం అందిస్తారనీ చెప్పారు. హెల్త్‌కేర్ రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టడానికి వికాస్ హాస్పిటల్స్ అంకితభావంతో పనిచేస్తుందన్నారు.. మానవత్వంతో మహత్తర వైద్యం అందించడమే మా వికాస్ హాస్పిటల్స్ లక్ష్యం" అన్నారు. వికాస్ హాస్పిటల్స్ డైరెక్టర్లు డా. సుధాకర్ కనుమూరి, డా. సురేంద్ర నాగులపాటి, డా. నిహారిక, డా. కనక దుర్గ తదితరులు మాట్లాడుతూ "అపార నైపుణ్యం, అనుభవం కలిగిన మా డాక్టర్ల బృందం. కేవలం మందులతోనే కాకుండా మనసు పెట్టి వైద్యం అందిస్తామన్నారు.. అనారోగ్యం మనిషిని ఎంత కుంగదీస్తుందో తెలిసిన వికాస్ హాస్పిటల్స్ సిబ్బంది ఆత్మీయతతో రోగులకు సంరక్షణ అందిస్తారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందించడం వికాస్ హాస్పిటల్ ప్రత్యేకత" అన్నారు. వికాస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు వివిధ రంగాల ప్రముఖులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, వార్తాపత్రికలు మీడియా ప్రతినిధులకు ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళా రామచంద్ర రావు పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# సంక్షేమం.. అభివృద్ధిలో జిల్లా ముందంజ

(మొదటి పేజీ తరువాయి)

వివరిస్తూ జిల్లా లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీల పై విత్తనాలు, ఎరువులు అందించడమే కాకుండా, డా.వై.యస్.ఆర్ ఉచిత పంటల భీమా క్రింద 14,542 మంది రైతులకు 4.16 కోట్ల రూపాయల భీమా అందించడం జరిగిందన్నారు. సూక్ష్మ సాగు నీటి పథకం ద్వారా 2023-24 సంవత్సరంలో 740 మంది సన్నా, చిన్నకారు రైతులకు 4.14 కోట్ల రూపాయలతో 499 హెక్టార్లలో డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాలను 90 శాతం రాయితీ తో అందించడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి పథకం క్రింద 40 యూనిట్లకు 3.20 కోట్ల రూపాయలు సబ్సిడీ అందించినట్లు తెలిపారు. వైద్య మరియు ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతు చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 447 సచివాలయాల పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహించి 1.52 లక్షల మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. డా.వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 221.69 కోట్ల రూపాయలతో 83,659 రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. (శాఖల వారీగా అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ గారు ప్రసంగించిన వివరాల పీడీఎఫ్ ను జతచేయటం జరిగింది. అలరించిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఔనత్యం, తెలుగు బాష గొప్పదనం పై జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గుంటూరు నగరంలోని ఎస్.ఎస్.ఎమ్.ఓ ప్రభుత్వ పాఠశాల, పట్టాభిపురం మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్, చౌత్ర సెంటర్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాల, చేబ్రోలు పుల్లయ్య మరియు మహాలక్ష్మి పాఠశాల, హిందూ హైస్కూల్, పాత గుంటూరు లోని యాదవ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు సీనియర్ సిటిజన్స్ సహాయక కార్పోరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, డైరెక్టర్ ఏ.పి టిడ్కో కే.నాగేశ్వరి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పోరేషన్ మరియు భవనాల శాఖ డైరెక్టర్ పిల్లి.మేరి, రాష్ట్ర పూసల కార్పోరేషన్ ఛైర్ పర్సన్ కోలా భవానీ, యన్.ఆర్.డి.ఇ.డి.సి.ఎ.పి డైరెక్టర్ కొత్త చిన్నపరెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా, జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖరరావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ మోహన్ రావు, డీఆర్డీఏ పి.డి హరిహర నాథ్, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి పి.శ్రీఖర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కే. స్వాతి, డీడీ గ్రౌండ్ వాటర్ వందనం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేశ్, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మి, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి బి. రవీంద్ర, చేనేత జౌళి శాఖ ఏ.డి వనజ, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, పశ్చిమ మండల తహశీల్దారు సాంబశివరావు, వివిధ కార్పోరేషన్ డైరక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు , విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీలో 20 కుటుంబాలు చేరిక



నూజెండ్ల మేజర్ న్యూస్ : వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండల పరిధిలోని ములకలూరు గ్రామ ఎస్సీ కాలనీ చెందిన యువ నాయకుడు మంద కోటేశ్వరరావు తో పాటు మరో 20 కుటుంబాలకు చెందిన వారంతా వైయస్సార్ సిపి తీర్థం పుచ్చుకున్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వైసీపీ మండల నాయకుడు కంచర్ల బాబు ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మంద కోటేశ్వరరావు తో పాటు పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ ను బలపరిచేందుకు ప్రతి ఒక్కరూ వైసీపీకి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కంచర్ల బాబు మాట్లాడుతూఅభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు భరోసాగా ఉన్న జగనన్నకు అండగా నిలవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుటుంబాలు వైసీపీలో చేరుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ యాడ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, నూజెండ్ల సొసైటీ చైర్మన్ పిచ్చి రెడ్డి, గురప్ప నాయుడుపాలెం సొసైటీ చైర్మన్ పారా వెంకటేశ్వర్లు, మండల వైసీపీ కన్వీనర్ నక్క నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి ఆర్థిక సాయం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం రచ్చుమల్లపాడు గ్రామానికి చెందిన రైతు శ్రీకాంత్ ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరం అని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. బుధవారం పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి తో కలసి మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యువరైతు శ్రీకాంత్ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన రైతు కుటుంబానికి 25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తే రైతుల రైతుల ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. రాష్ట్రంలో 400 మండలాలను కరువు మండలలుగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ,జిల్లా అధ్యక్షుడు సుధాకర్, రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, యాలమందా రెడ్డి, జానీ, రాగిడి బాబు,జివి సత్యనారాయణ, రమేష్, దొడ్డ శ్రీను, చిమాటా వెంకటేశ్వర్లు, తూము శ్రీనివాసరావు, పుల్లారెడ్డి, వంగపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దారు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం



చిలకలూరిపేట, రూరల్ మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. తొలుత రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి తహాశీల్దారు జి.సుజాత పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడిన తీరును వివరి ంచారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు, ఆత్మ బలిదానం తెలియజేసారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది, సర్వే సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ రెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహానికి ప్రత్తిపాటి నివాళులు




చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చౌత్ర సెంటర్లోవున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన వైకాపా విధ్వంస పాలనలో శిధిలమైన రాష్ట్ర అభివృద్ధి స్వప్నాల్ని పునర్నిర్మించడం తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకే మళ్లీ సాధ్యమని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని ఏదంటే సమాధానం చెప్పలేని దుస్థితి తెచ్చిన జగన్ పాలన రాష్ట్ర చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని విచారం వ్యక్తం చేశారు. విభజన గాయాలతో దిక్కుతోచని స్థితిలో నిలిచిన రాష్ట్రాన్ని తిరిగి సగౌరవంగా నిలబెట్టాలని చంద్రబాబు కన్న కలలన్నీ కల్లలు చేసి, 3 రాజధానుల పేరుతో అమరావతిపై కక్షకట్టిన కర్కోటకుడు జగన్ అని మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి రాష్ట్ర ప్రజలకు, స్థానికులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు, సేవలు మరువలేనివని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, దర్శకులు అనిల్ రాయపూడి



నాదెండ్ల, మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామిక వేత్త తిరుమల కాటన్ ఆగ్రో ప్రొడక్ట్స్ డైరెక్టర్ కరణం పట్టాభి సీతారామారావు కుమారుని వివాహ వేడుకలో స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు , ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని నూతన వధూవరులు శివతరుణ్-వినూత్న లను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో, చీరాల శాసన సభ్యులు కరణం బలరా మకృష్ణమూర్తి, అద్దంకి నియోజకవర్గ ఇన్ చార్జ్ బాచిన కృష్ణ చైతన్య వున్నారు. ఈ సంద ర్భంగా ఆ వేడుకకి వచ్చిన ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి మర్యాద పూర్వకంగా మర్రి రాజశేఖర్ ను, శ్రీ కృష్ణ దేవరాయలును కలిసారు. దర్శకులు అనిల్ రాయపూడిని అభినందించారు. అనిల్ తీస్తున్న సినిమాలు సందేశాత్మక, వినోద చిత్రాలతో మన ప్రాంతానికి మంచిపేరు తీసుకు వస్తున్నారని అనిల్ రావిపూడిని మర్రి రాజశేఖర్, శ్రీ కృష్ణ దేవరాయలు అభినందించారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు




చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చౌత్ర సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమని అన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగువారు అనేక అవమానాలు గురయ్యారని, తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. మరణించిన అనంతరం మద్రాస్ లో ప్రజా ఉద్యమం వెల్లు వెత్తడంతో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆంధ్ర రాష్ట్రం ప్రకటించడం జరిగిందని, పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఆంధ్రుడు మర్చిపోకుండా స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కోట కృష్ణుడు, కార్యదర్శి దామిశెట్టి నాగేంద్రం, కోశాధికారి పొత్తూరి బ్రహ్మానందం, చీఫ్ ఆర్గనైజర్ మురికిపూడి ప్రసాద్, మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ పోలిశెట్టి మస్తాన్, పొట్టి బదరి, ఆలపాటి కాలేషా, కొత్త కోటేశ్వరరావు, పెరుమాళ్ సత్యనారాయణ, పెన్నా సాంబశివరావు, సామల లక్ష్మీనారాయణ, రాజమల్లు బద్రి, కొత్త కుమారి, కే ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయంలో ఆం. ప్ర. అవతరణ దినోత్సవం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని వై.యస్.ఆర్.సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, సొసైటీ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, కౌన్సిలర్ బిట్రా రాజేంద్రప్రసాద్, తులం సుధాకర్, మస్తాన్ వలి, కో ఆప్షన్ సభ్యులు పొలిశెట్టి మస్తాన్, పెరుమాళ్ళ సత్యనారాయణ, పెన్నా సాంబశివ రావు, పొట్టి బద్రి, రావిక్రింది సాంబశివరావు, దామిశెట్టి నాగేంద్ర,లక్ష్మణ్, కృష్ణుడు, జంగా ప్రసన్న, పందుల బుల్లెబ్బాయి, శాపా సైదా వలి, మొలకలూరి నాగూర్ మీరా, నాగయ్య, బోడియ్య, విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్





చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో నూతనంగా నిర్మించిన వికాస్ హాస్పిటల్ ప్రార ంభోత్సవ కార్యక్రమంలో శాసనమం డలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్య శ్రీ వార్డ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. గతంలో కన్నా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరిగిందన్నారు. పేదలను దృష్టిలో ఉంచుకుని వైద్య సేవలు అందివ్వాలని హాస్పిటల్ యాజమాన్యాన్నీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడు రమేష్ , పార్టీ నాయకులు , కార్యకర్తలు వున్నారు.

# నిర్మాణం లో ఉన్న బ్రాహ్మణ భవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ బ్రాహ్మణ బంధువుల అవసరార్థమై యజ్ఞ యాగాది భగవత్ పూజా , ఆధ్యాత్మిక కార్యక్రమములు, మరియు వివాహాది శుభకార్యాల నిర్వహణ నిమిత్తమై స్థానిక కొండ ఘాట్ రోడ్ దగ్గర నిర్మించ బడుతున్న బ్రాహ్మణ భవన్ నిర్మాణం పనులను శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జున రావు , మరియు మునిసిపల్ ఛైర్పర్సన్ షకీలా దస్తగిరి తదితరులు పరిశీలించి తగు సూచనలు చేశారు. నిర్మాణ పనులను దీక్షతో చేస్తున్న కమిటీ సభ్యులను , సహకరిస్తున్న బ్రాహ్మణ పెద్దలు అందరినీ అభినందించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ బ్రాహ్మణ సమాజానికి శుభకార్య నిర్వహణ కోసం కళ్యాణ మండపం కోసం కొండ దగ్గర ద్వారకా నగర్ లో 17 సెంట్లు,మరియు అపర కర్మల కోసం కారంపూడి రోడ్ లో లోపలగా 50 సెంట్లు కేటాయించిన ఎమ్మెల్యే కు నియోజకవర్గ బ్రాహ్మణ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు మంత్రిరాజు సత్యనారాయణ, గాలి శ్రీనివాసరావు,భాగవతుల రవికుమార్ , మారెపల్లి శ్రీనివాస మూర్తి, నారాయణం అనందాచార్యులు, వెలమకన్ని వెంకయ్య శర్మ తదితరులు ధన్యవాదములు తెలియ జేశారు.

# ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరిద్దాం: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలో ప్రజలకు వివరిద్దామని ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని వివిఎన్ గార్డెన్ లో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే నియోజకవర్గస్థాయి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలో, జగన్ వస్తే సంక్షేమం ఎలా మళ్లీ కొనసాగిస్తాడో ప్రజలకు మనం తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో




జగన్ పట్ల స్పష్టమైన అవగాహన, ఆదరణ ఉందని దాన్ని మనం చైతన్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయ న్నారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపనకు మాచర్ల నియోజకవర్గం రానున్నారని తెలిపారు. ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు మాజీ చైర్మన్లు తురక కిషోర్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు నరసింహా రావు, జడ్పిటిసి మల్లు స్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, కౌన్సిలర్లు, %జీజూ% మండల కన్వీనర్లు, %జీజూ% సచివాలయం కన్వీనర్లు, ఎంపీపీ, ఎంపీటీసీ లు, జడ్పీటీసీ, సర్పం చులు, సింగల్ విండో ప్రెసిడెంట్స్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల కన్వీనర్, మాజీ మండల కన్వీనర్లు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం.. జీవి



వినుకొండ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం వినుకొండ పట్టణంలోని 12వ వార్డులో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు చెందాల్సిన వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు తీరని ద్రోహం చేశారని వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకించి అమలు చేసిన స్వయం ఉపాధి పథకాలన్నీ అరాచక వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడమే కాకుండా, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా పేరని ద్రోహం చేశారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీ ముస్లిం మైనారిటీలకు కూడా నిర్ణయం చేశారని దుయ్యబట్టారు. దళితులకు ద్రోహం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పేదలు త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో ఎటువంటి తప్పు చేయని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని అన్యాయంగా ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం జైల్లో పెట్టిందని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. టిడిపి హయాంలో వినుకొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించడమే కాక డ్రైనేజీలు, త్రాగు నీటి పథకాలు, నిరుద్యోగులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు, ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి రూపాయి నిధులు కూడా తీసుకురావటం చేతకాని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టిడిపి హయాంలో వచ్చిన నిధులతో పనులు చేస్తూ అన్ని తానే చేసినట్టుగా గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకోడాన్ని ఆయన తప్పు పట్టారు. దళితులను, అన్ని వర్గాల బీసీ ముస్లిం మైనారిటీలను మోసం చేస్తున్న అరాచక వైసిపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో తగిన గుణపాఠం చెప్పటం ఖాయమని , జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేయడంలో పీహెచ్డీ చేశారని 10 సంవత్సరాలుగా వ్యవస్థల మేనేజ్ చేసి బెయిల్ పై తిరుగుతున్నారని అవినీతి చేసి వేల కోట్లు చేసినాడు అని అన్నారు జి.వి. కార్యక్రమంలో. రాష్ట్ర టీడిపి కార్యదర్శి షమీంఖాన్, సీనియర్ నాయకులు పత్తి పూర్ణ చంద్రరావు, సౌదగర్ జానీభాష పి.వి సురేష్ బాబు,పులి నాగరాజు, గంధం కోటి, కాలంగి శీను, సుంకర శ్రీనివాసరావు దస్తగిరి, శీను ,రామకృష్ణ, గోపి ,దాసు, తెలుగు యువత కాశి ,పువ్వాడ కృష్ణ, మన్యం ఆదిలక్ష్మి చౌడమ్మ బసవమ్మ సుబ్బులు కోటమ్మ లక్ష్మి పులి దుర్గారావు నాగార్జున,సుబేదార్ అజీస్ రాజవాలి బాజీ ఖాసీం మునయ్య కరీం,బత్తుల బాలరాజు,లు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు దంపతులకు ఘన సన్మానం



మాచర్ల, మేజర్ న్యూస్: భారతీయ జీవిత బీమా అభివృద్ధి అధికారి రామావత్ భక్షాలునాయక్ గుమస్తాగా 25 సంవత్సరాలపాటు పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన దోసపాటీ శ్రీనివాసరావు దంపతులను సహచర ఏజెంట్లు బుధవారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సభకు సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు ఏజెంట్లు మాట్లాడుతూ శ్రీనివాసరావు వ్యక్తిత్వం, తోటి సహచరఏజె%శీ%ట్స్ వ్యాపార అభివృద్ధికి శ్రీనివాసరావు తోడ్పాటు అనిర్వచనీయ మన్నారు. 25 సంవత్సరాలు పాటు60 ఏజెంట్లు వ్యాపార అభివృద్ధికి కృషి చేసిన శ్రీనివాసరావు సేవలు ఎనలేనివిన్నారు. శ్రీనివాసరావు దంపతులను సన్మానించి అభినందించీన వారిలో ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారులు కొండానాయక్, మారుతి, ఎల్ఐసి ఏబీఎం శ్రీనివాసరావు, ఎల్ఐసి ఏజెంట్లు పోలా ప్రసాదు, కొమర నాగేశ్వరావు, ఓరుగంటీ చెన్నకేశవరావు, జోజప్ప, సాంబశివరావు, గులాం హుస్సేన్, మట్టపల్లి, ముప్పవరపు చిన ఆదినారాయణ, కాశి, రంగయ్య, ఓబుశెట్టి మురళి, చుండూరు కోటిలింగం పాల్గొన్నారు.

# అమరజీవి ఆశీస్సులతో ఆంధ్ర ప్రదేశ్ సస్యశ్యామలం



వినుకొండ మేజర్ న్యూస్: తెలుగు ప్రజలకు ఒక గుర్తింపుగా వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణం చిరస్మరణీయం అని అన్నారు. తెలుగు జాతి వారి త్యాగాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని వారి ఆశీస్సులతో వారి ఆత్మ సంతోషించే విధంగా తెలుగుజాతి అభివృద్ధికి మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలని, తెలుగు భాష ప్రాధాన్యతను తగ్గించకూడదని విశ్వహిందూ పరిషత్ పలనాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ అన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని అభిలషించారు. విశ్వహిందూ పరిషత్ సమరసత అధ్యక్షులు గజవల్లి నాగ పవన్ కుమార్, పరిషత్ పట్టణ అధ్యక్షులు గోనుగుంట్ల ఘంటా రావు మరియు పరిషత్ కార్యకర్తలతో కలిసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పమాలతో ఘన నివాళి అర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ రహే అని నినదించారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# నా భూమి-నా దేశం కార్యక్రమంలో పాల్గొన్న జగదీష్,సాయి చందు




తెనాలిరూరల్,మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు అధికారుల ఆదేశాల మేరకు డిల్లీలో జరుగుతున్న అమృత కలస యాత్రకి రూరల్ మండలం కొలకలూరు పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేసే పల్లెపాగా జగదీష్,మల్లెపాడు పంచాయతీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పని చేసే కాపు వేణుగోపాల సాయి చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం నుంచి మేము పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నా భూమి–నా దేశం అనే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మండలం నుంచి పాల్గొన్న జగదీష్, వేణుగోపాల వేణు సాయి చందును ఉన్నతాధికారులు అభినందించారు.

# పశుగ్రాసాలు సాగు విధానాలపై రైతులు శ్రద్ధ తీసుకోవాలి డాక్టర్ ఆర్ అపర్ణ



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : పాడి పరిశ్రమను లాబ సాటిగా గాను అధిక దిగుబడితో ఉండాలంటే పశుగ్రాసాల పాత్ర శాల ముఖ్యమైనదని దుగ్గిరాల పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ .ఆర్ .అపర్ణ అన్నారు .పశువుల పునరుత్పత్తి స్థాయిని కొనసాగించేందుకు పశుగ్రాసాల పాత్ర ప్రధానమైనది అన్నారు .పాడి రైతులు తమకున్న. వ్యవసాయ భూముల.లో కనీసం పదో వంతు పశు గ్రాసాలను పెంచడానికి కేటాయించితే పచ్చి మేత విరివిగా ఉంటుందని తద్వారా పశువుకు దానా లేకుండానే పచ్చి మేతతో పెంపకం చేయవచ్చున ని అన్నారు .దుగ్గిరాల గ్రామంలో సుమారు 1000 క్వింటాళ్ల జొన్న విత్తనాలను సబ్సిడీపై పాడి రైతులకు అందించినట్లు తెలిపారు. జొన్న పైరు పశు గ్రాసానికి వాడుతున్నారని అన్నారు .మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని ,దుగ్గిరాల పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్. ఆర్. అపర్ణ. రైతులకు సూచించారు.

## తాడేపల్లి సీఐగా మల్లికార్జున రావు



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి నూతన సిఐగా మల్లిఖార్జున రావు బుధ వారం బాధ్యతలు స్వీక రించారు. గతంలో చీరాల వన్ టౌన్ సిఐగా విధులు నిర్వర్తించారు. తాడేపల్లి సిఐ శేషగిరి రావు చీరాలకు బదిలీ అయిన విషయం విదితమే.

## పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి



తెనాలి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మునిసిపల్ కమిషనర్ యం. జశ్వంత్ రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన సేవలు ఆయన సేవా నిరతిని ప్రతి ఒక్కరూ, యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేద్దాం : నేరేళ్ళ సురేష్



గుంటూరు, మేజర్ న్యూస్: తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడి తన ప్రాణా ల్ని సైతం పణంగా పెట్టిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఎప్పటికీ మరచిపోరని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం హిందూ కాలేజీ కూడలిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు అసాధారణ ప్రతిభ కలిగి ఉండి దేశ విదేశాల్లో విభిన్న రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్న ప్రతీ ఒక్కరికీ నేరేళ్ళ సురేష్ అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్లహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరతయ్య, నగర ఉపాధ్యక్షులు చింత రేణుక రాజు, నగర ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి ఉపేంద్ర, మరియు, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా కల్లం హరనాథ్ రెడ్డి జయంతి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు చౌడవరం కల్లం ఇంజనీరింగ్ కళాశాలలో కల్లం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ కల్లం హరనాథ్ రెడ్డి(తాతయ్య) జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కల్లం మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఉమాశంకర రెడ్డి, ఉపాధి కల్పన అధికారి మాధవరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం పురస్కారం అందుకున్న డాక్టర్ రేగుల విను కు పలువురు అభినందనలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రైతులకు పశువులకు పశు గణాభివృద్ధి ఆర్థిక ఉత్పత్తికి తోడ్పడే జన్యు సంబంధిత కారణాల గురించి విశ్లేషణ ,అవగాహన కలిగించినందుకు రైతు నేస్తం పురస్కారం అందుకున్నట్లు డాక్టర్ రేగుల విను తెలిపారు .ఒంగోలు జాతి పశువుల్లోని ఉత్పత్తి గురించి లక్షణాలు పెంపకంలోని ఆర్థిక లక్షణాలతో పాటు జన్యుపరమైన కారణాలపై పరిశోధనతో పాటు పందిపిల్లల పెంపకంలో అధిక మాం సో. త్పత్తికై జన్యు మూలంకనపై పరిశోధనలు చేయడం జరిగిందని డాక్టర్ విను తెలిపారు .వ్యాధి నిరోధకత కలిగిన జాతులు అభివృద్ధి మరియు అధిక పాలు గుడ్డు మాంసం ఉత్పత్తిని ఇచ్చే పశు గణాభివృద్ధి గురించి అధునాతన జన్యు శాస్త్రీయ పద్ధతుల ద్వారా పరిశోధనలు నిర్వహించి పీజీ ,పిహెచ్డి స్కాలర్స్ తో పరిశోధనలు జరిపించి రైతులకు పశు వైద్యులకు శాస్త్రవేత్తలకు పరిశోధన పథకముల ద్వారా తెలియజేయడం జరిగిందని డాక్టర్ రేగుల విను తెలిపారు .పాడిపశువులు గొర్రెలు మేకలు, పెంపకములు మెలకువలు మరియు మేలు జాతి పశువుల ఎంపిక చేసుకోవ డంలో జాగ్రత్తలు గురించి ప్రసార మాధ్యమాల ద్వారా పశు పోషకలను చైతన్య పరచడం జరిగిం దన్నారు. జోనల్ పరిశోధన మరియు విస్తరణ సలహా కౌన్సిల్ సభ్యునిగా హాజరై శాస్త్రవేత్తలకు ఖరీఫ్.లో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించడం జరిగిందన్నారు. పశు సంరక్షణ నిర్వహణ గురించి వివిధ రైతు సదస్సులో రైతుల కు అవగా హన కల్పించడం జరుగుతుందన్నారు .కృషి విజ్ఞాన కేంద్రం నందు రిసోర్స్ పర్సన్ గా విత్తనం పొట్టేళ్లు ఎంపిక గురించి రైతులకు సూచనలు ,ఆంధ్రప్రదేశ్ బో.వైన్ బ్రీడింగ్ అథారిటీ నందు సాంకేతిక సలహా బృందంలో సభ్యుడిగా ప్రభుత్వా నికి పలు సూచనలు చేయడం, సెలక్షన్ అడ్వైజరీ కమిటీ లో సభ్యుడిగా ,మేలు జాతి ఎద్దులు ,ఎద్దు దూడల ఎంపిక నిమిత్తం సలహాలు. ఇవ్వడం పశు వైద్య విద్యార్థులకు ప్రాక్టికల్స్ మాన్యువల్స్ రచిం చుట, విద్యార్థులకు. గైడ్ గా వ్యవహరించడంతో పాటు ఇతర రాష్ట్రాలలో పశు వైద్య కళాశాలకు విశ్వవిద్యాలయాలకు పర్యవేక్ష.నిగా వ్యవహరించడం వలన పలు అవార్డు. లను అందుకోవడం జరిగిందన్నారు . పశు పోషణ పశువుల పెంపకంపై 19 శాస్త్రీయ పత్రాలు రైతులకు అందు బాటులో ఉండే విధంగా తెలుగు భాషలో ప్రసరణ చేయడం వలన అవార్డు కూడా దక్కిందన్నారు. ఫెల్లో ఆఫ్ ఎస్ ఓ సి డి ఏ బి 2006లో ఏ ఎన్ జి ఆర్ ఏ యు 2011లో. మెరి. టోరియస్ వర్కర్ ,20 23లో స్టేట్ టీచర్స్ అవార్డును అదేవిధంగా పద్మశ్రీ ఐ. వి .సుబ్బారావు రైతు నేస్తం 20 23 అవార్డును అందిపుచ్చుకున్నట్లుగా డాక్టర్ రేగుల విను తెలిపారు. 20 23 లోరైతు నేస్తం పురస్కారం నుఅందుకున్న డాక్టర్ రేగుల విను.కు పలువురు అభినందనలు తెలిపారు.

## జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలంటున్నారు : పానుగంటి చైతన్య




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వై ఏపీ నీడ్స్ జగన్ అనే ప్రశ్నకు సమాధానం చెప్పడానికి పెద్ద పెద్ద పుస్తకాలు చదివిన మేధావులో... లేక తల పండిన రాజకీయ పండితులో... అక్కర్లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య తేల్చి చెప్పారు. బడికెళ్ళే బుడ్డోడిని అడిగినా ఈ ప్రశ్నకు జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఠక్కున బదులిస్తాడని ఆయన విస్పష్టంగా ప్రకటించారు. వై ఏపీ నీడ్స్ వైయస్ జగన్ కార్యక్రమంలో భాగంగా విద్యా సాధికారత – జగనన్నతోనే సాధ్యమని దిక్కులు పిక్కటిల్లేలా గుంటూరు వేదికగా విద్యార్థి లోకం గొంతెత్తి నినదించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి హిందూ కాలేజ్ సెంటర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ర్యాలీగా కథం తొక్కింది. ఈ సందర్భంగా మా బతుకులు మారాలంటే... మా తలరాతలు మేమే రాసుకోవాలంటే... ఉన్నత విద్య, అత్యున్నత ఉద్యోగ అవకాశాలతో మా జీవన స్థితిగతులలో సమూలమైన మార్పు రావాలంటే... మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో గుంటూరు హెూరెత్తింది. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం మరింత సమగ్రాభివృద్ధి చెందుతుందన్న వాస్తవం అందరికీ తెలిసిందేనని అన్నారు. అయినా ఇంకా తెలీని వారు... తెలుసుకోలేని వారు... తెలిసినా తెలియ నట్లు నటించే వారందరికీ వినిపించేలా ఈ నిజాన్ని ఎలుగెత్తి చాటాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఈ ర్యాలీ ద్వారా అసలు జగనన్న విద్యా రంగం అభివృద్ధికి ఏమేం చేశారో గట్టిగా చెప్పుకుందామనే సదుద్దేశం తోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వెల్లడించారు. ఒక్క దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పాలనను మినహాయించి గత పాలకుల హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన విద్యా వ్యవస్థలోనే మన జగనన్న విప్లవాత్మకమైన సంస్కరణలకు పురుడు పోశారని పానుగంటి చైతన్య వ్యాఖ్యానించారు. ఈ విషయమై ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా వైయస్సార్ ఒక అడుగు ముందుకు వేస్తే... ముఖ్యమంత్రి వైయస్ జగన్ కేజీ నుంచి పీజీ వరకు ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడం ద్వారా నాలుగడుగులు ముందుకు వేశారని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే అందని ద్రాక్షగా మారిన విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద పాడుబడిన పాఠశాలలను అత్యాధునికంగా సర్వ హంగులతో తీర్చిదిద్ది బడికి దూరమైన పిల్లల్ని మళ్ళీ బడి బాట పట్టించారని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో, మీ పిల్లల్ని బడికి పంపితే ఎదురు డబ్బులిచ్చే ముఖ్యమంత్రిని మీరెప్పుడైనా మీరెక్కడైనా చూశారా... అని పానుగంటి చైతన్య ప్రతి ఒక్కరినీ సూటిగా ప్రశ్నించి, సమాధానం రాబట్టారు. అమ్మ ఒడి ఒక్కటే కాక విద్యా కానుక, వసతి దీవెన, గోరుముద్ద తదితర అనేక పథకాలతో ఆంధ్రప్రదేశ్ అంతటా అక్షర కాంతులు పూయిస్తున్నారని పానుగంటి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే అక్షర క్రమంలోనే కాదు.. అక్షర యజ్ఞంలో కూడా ముందే ఉంటుందని ఆచరణలో అమలు చేసి చూపించి ప్రపంచంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్ నిలిచారని ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న విద్యా సంస్కరణల గురించి మనం చెప్పుకోవడం కాకుండా యునైటెడ్ నేషన్స్ ఏకంగా తన వెబ్‌సైట్‌లో చాలా గొప్పగా ప్రచురించిందని ఆయన తెలిపారు. అమెరికాలోని న్యూయార్క్ నగరం ఆతిథ్యమిచ్చిన హైలెవల్ పొలిటికల్ ఫోరమ్‌లో నాడు-నేడు స్టాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ గురించి ప్రపంచానికి ఏపీ తెలియజేసినట్లు అందులో రాసుకొచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఏపీలో బాలికల విద్య, జెండర్ ఈక్వాలిటీ కోసం సీఎం వైయస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలు, పేద విద్యార్థులకి నాలెడ్జ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అందిస్తున్న విధానాన్ని ఆ ఆర్టికల్‌లో అద్భుతంగా ప్రశంసించారని పానుగంటి వివరించారు. రాష్ట్ర చరిత్రలో నవంబర్ ఒకటవ తేదీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అసలు మన రాష్ట్రం పుట్టిందే ఈరోజునని పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణ త్యాగంతో మన ఆంధ్రులందరికీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన చారిత్రాత్మక రోజున గుంటూరు వేదికగా మన విద్యార్థి లోకం గర్వంగా గొంతెత్తి గర్జిస్తూ... ఈ రాష్ట్రానికి మళ్ళీ మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్న నిజాన్ని యావత్ లోకానికి చాటిచెప్పడం శుభపరిణామంగా అభివర్ణించారు. విద్యార్థులకు ఇంతలా మేలు చేస్తున్న జగనన్న బాటలో ఓపిక ఉన్నంత వరకు కాదు.. ఊపిరి ఉన్నంత వరకు పయనించాలని విద్యార్థి లోకానికి పానుగంటి చైతన్య పిలుపునిచ్చారు. ర్యాలీలో విద్యార్థి విభాగం రీజనల్ కోఆర్డినేటర్లు విఠల్, మనోహర్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు వినోద్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు సిరాజ్, నాయకులు గంటి, రవి, బాజీ, జగదీష్, వలి, బంటి, మహేష్, అజయ్, కరీమ్, కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద కారకులుపై కేసు నమోదు



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్ :రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన కోట దాసు గత కొంతకాలంగా గుడివాడ గ్రామానికి జీవనోపాధి నిమిత్తం వలస వెళ్లి నివాసము ఉంటున్నాడు. గర్భవతి అయిన తన కుమార్తెను తీసుకుని తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని తిరిగి ఇంటికి వెళుతూ ఉండంగా సుల్తానాబాద్ దగ్గరలో ఇద్దరు విద్యార్థులు స్కూటీతో వారిని ఢీకొట్టడం వలన తీవ్రమైన గాయాలతో రక్తంతో పడి ఉండగా దగ్గర్లో ఉన్న వారు అంబులెన్స్ కు ఫోన్ చేసి వారిని ఆస్పత్రిలో చేర్చారు. ఇది గమనించిన అక్కడ ప్రజలు వారు ద్విచక్రవాహన వివరాలు, అతను ఫోన్ నెంబరు సేకరించి వారికి ఇవ్వడం జరిగింది.దీనిపై తెనాలి త్రీటౌన్ పోలీసులు సెక్షన్ 337 కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

# పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది



తెనాలి,మేజర్ న్యూస్:అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఆయన చేసిన త్యాగం వలనే ఈరోజు రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెనాలిలోని బోస్ రోడ్డు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు 56 రోజులు నిరాహారదీక్ష చేశారన్నారు.తన ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారన్నారు.పొట్టి శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు 10 మంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించవచ్చునన్నారు.

**వైసీపీ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు...**

మన బిడ్డలకు మంచి భవిష్యత్ ఉండాలని పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేస్తే వైసీపీ నాయకులు ఆయన స్ఫూర్తికి తూట్లు పొడుస్తురన్నారని మనోహర్ ధ్వజమెత్తారు.వైసీపీ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదని,అన్ని వర్గాలు,కష్టాలు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ముఖ్య మంత్రికి పాలనపై పట్టులేక పోవడంతో యువత, మహిళలు పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు.ముఖ్యంగా చిరు వ్యాపారులు నష్టపో తున్నాన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమై అభివృద్ధి, సంక్షేమాన్ని,జోడెద్దుల బండిగా ముందుగా తీసుకెళ్లిన రోజే ఆయనకు నిజంగా నివాళులర్పించినట్లన్నారు. వైసీపీలా దోపిడీకి,దౌర్జన్యాయలకు పాల్పడకుండా చక్కటి పాలన అందించే పాలకులు అవసరం రాష్ట్రానికి ఉందన్నారు.చంద్రబాబు బెయిల్ పై విడుదల కావడం హర్షణీయమన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయ బలం,చంద్రబాబు అనుభవంతో కూడిన ప్రభుత్వం రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్మాయేల్ బేగ్,రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్,జనసేన నాయకులు పసుపులేటి మురళీకృష్ణ,షేక్ జాకీర్ హుస్సేన్,హరిదాసు గౌరీ శంకర్, డి.మధుబాబు ,కె.రామారావు.కె.పున్నారావు,సర్పంచ్‌లు పాలడుగు రవీంద్ర,చొప్పర ప్రీతి,ఎంపీటీసీలు అమ్మిశెట్టి హరికృష్ణ,పి.వెంకట నరసమ్మ,టి. విజయలక్ష్మీ, వేంకటేశ్వరి, గుంటూరు కృష్ణ మోహన, వేణు మాధవ్, మల్లికా షేక్ పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి తోనే ఆంధ్ర రాష్ట్ర అవతరణ : కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 53 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులు బాసిన ఫలితంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఏర్పడిందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మారక పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఐలాండ్ సెంటర్లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మారక పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ తెలుగు ప్రజలను ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ముందు మధరాసీలుగా వాడుకలో ఉండేదన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా అమరుడు అయినందున ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఏర్పడిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధికి



తెలుగు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నిరంతరం కృషి చేయాలన్నారు. గత పాలకులు ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించటం విస్మరించారని చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మారక పరిరక్షణ సమితి అధ్యక్షుడు తాడికొండ రామకృష్ణ, కార్యదర్శి సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్, శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగసూరి ప్రతాప్ కుమార్, చీమకుర్తి నాగేశ్వరరావు, శివ నాగేంద్రం, వివి గుప్తా, అవ్వారి వెంకటేశ్వరరావు, జవాది సత్యనారాయణ, కే భీమేశ్వరరావు, ఐ వి ఎఫ్ స్టేట్ సెక్రటరీ బాపనపల్లి ప్రభాకర లక్ష్మి ప్రసాద్ రావు, సిహెచ్ మహేష్ గుప్తా, లతోపాటు పొన్నూరు ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పట్టణ మండల వైసీపీ అధ్యక్షులు ఎంఏ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బి రంగారావు , స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము, వైసీపీ నాయకులు అమీరినేని సాంబశివరావు, గేరా సంజీవ్, షేక్ ఫజురుల్లా, గోపిశెట్టి వాసు, మూర్తి రాజు, కందుల వెంకట సుబ్బారావు, దేవరకొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళి



గుంటూరు, మేజర్ న్యూస్ :చీ గుంటూరు నగరపాలక సంస్థ పదో డివిజన్ నందు ఒకటో క్లస్టర్ ఇంచార్జిలు పూనూరి నాగేశ్వరరావు, ఆరుబండ్ల వెంకట కొండారెడ్డి, పదో డివిజన్ కార్పొరేటర్ షేక్ మీరావాలి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాత గుంటూరు బుర్లే వారి వీధి నందు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబు, కుర్రి పున్నారావు, బేబీ తదితరులు పాల్గొన్నారు

# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షయవ్యాధిపై అవగాహన సదస్సులు : టీబీ సూపర్వైజర్ రవి కుమార్

తెనాలి,మేజర్ న్యూస్:స్థానిక కెఎస్ఎంహెచ్ఎస్ కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాట్లు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో భాగంగా ప్రజలకు క్షయవ్యాధిపై బుధవారం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారుల సూచనలు మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నందు ప్రజలకు క్షయవ్యాదిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు.క్షయవ్యాధి ఇంతే ఏమిటి,క్షయవ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, క్షయవ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి,క్షయవ్యాధి గ్రస్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు,క్షయవ్యాధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్వైజర్ ఎం.లక్ష్మీ,సీనియర్ హెల్త్ విజిటర్ వి.దిలీప్,హెల్త్ విజిటర్ భార్గవి,తెనాలి మున్సిపల్ ఆరోగ్య విస్తరణ అధికారి బాల చంద్రమౌళి పాల్గొన్నారు.



# హాఫ్పేటలో బాల్య వివాహ నిరోధక కమిటీ ఎన్నిక



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం హాఫ్పేట గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్- క్రాఫ్ ఆధ్వర్యంలో గ్రామ బాల్య వివాహ నిరోధక,పర్యవేక్షణ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తలమల ఎర్రయ్య మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు 21 సంవత్సరంలోపు మగ పిల్లలకు బాల్య వివాహాలు చేయడం నేరమని,బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 స్పష్టంగా తెలియజేస్తుందని వివరించారు.మన గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడవలసి బాధ్యత మనందరిపై ఉందని కమిటీ సభ్యులకు తెలియజేశారు.పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 31 ప్రకారం గ్రామంలో బాల్య వివాహ నిరోధక అధికారుల,పర్యవేక్షణ కమిటీని నియమించడం జరిగిందని ఈ కమిటీ యొక్క ప్రధాన ఉద్దేశం గ్రామంలో 18 సంవత్సరాల లోపు బాలికలకు,21 సంవత్సరాల లోపు బాలురకు బాల్య వివాహాలు జరగకుండా ముందుగానే తల్లిదండ్రులుకు అవగాహన కల్పించి,బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ఈ కమిటీ తీసుకుంటుందని సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి కె.ఇందు మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తూ, గ్రామంలో బాల్య వివాహాలను జరగకుండా చూస్తామని, ప్రతి మూడు నెలలకు ఒకసారి బాల్య వివాహ నిరోధక అధికారుల మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని, బాలలందరూ బడిలో ఉండి చదువుకునేలా ప్రోత్సహిస్తామని తెలియజేశారు.గ్రామ ఎంపీటీసీ సభ్యులు ఇసుకపల్లి సుందర్ రావు,క్రాఫ్ కో-ఆర్డినేటర్ జి.వెంకయ్య,విఆర్ఓ శ్రీనివాస్,ఏఎన్ఎం ఉమ,విద్య, సంక్షేమ సహాయకురాలు చంద్రిక,అంగన్‌వాడీ కార్యకర్తలు అనూష, సుజాత,క్రాఫ్ సిబ్బంది గాయత్రి, గ్రామ పెద్దలు రాజేంద్రప్రసాద్, రాజారావు, నూతక్కి నాగరాజు, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెనిగండ్ల గ్రామపంచాయతీ నిధుల వినియోగం పై డిపిఓ విచారణ



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై పాలకమండలి మెజార్టీ సభ్యులకు గ్రామ సర్పంచ్ కు మధ్య నెలకొన్న వివాదంపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డిపిఓ కుసుమ శ్రీదేవి బుధవారం వెనిగండ్ల పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు గతంలో జరిగిన పంచాయతీ సర్వసభ్య సమావేశంలో కోరం లేకుండానే పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సర్పంచ్ సమావేశం నిర్వహించారని డిపిఓ గుర్తించి సదరు విషయమై పంచాయతీ కార్యదర్శిని పంచాయతీ సర్పంచిని వివరణ కోరారు గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం లక్షల్లో డబ్బులు ఖర్చు చేసి పనులు నిర్వహించినట్లు ఆ పనులకు సంబంధించిన బిల్లులు ఆమోదించడానికి మెజార్టీ సభ్యులు సహకరించడం లేదని సర్పంచ్ డిపిఓ దృష్టికి తీసుకువెళ్లారు జరిగిన పనులకి చేసిన ఖర్చుకి పొంతనలేదని మెజార్టీ సభ్యులు డిపిఓ దృష్టికి తెచ్చారు పంచాయతీ నిధుల వినియోగం ప్రభుత్వ నిధులకు లోబడి జరగాలని పంచాయతీ పాలకమండలి మెజార్టీ తీర్మానానికి అనుసరించి నిధుల వినియోగం ఉండాలని తీర్మానాలను మెజార్టీ సభ్యుల ఆమోదం తర్వాతనే మినిట్స్ బుక్ లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి గుమస్తాకు డిపిఓ సూచించారు విచారణ అనంతరం డిపిఓని స్థానిక విలేకరులు వివరణ కోరుతుండగా సర్పంచ్ కలగజేసుకొని నా పంచాయతీలోకి రావడానికి మీరెవరు అంటూ కేకలు వేయడం వివాదాస్పదమైంది

## పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి



తెనాలి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మునిసిపల్ కమిషనర్ యం. జశ్వంత్ రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన సేవలు ఆయన సేవా నిరతిని ప్రతి ఒక్కరూ, యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు - కోవెలమూడి రవీంద్ర(నానీ)

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ పాలకుల ధన, స్వార్ధ రాజకీయాల మూలంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వెనుకబడి పోయిందని, తిరిగి నవ్యఆంధ్రను అభివృద్ధిలో పరుగులు పెట్టించి, రెట్టించిన సంక్షేమ పధకాలను ఇచ్చే సత్తా చంద్రబాబుకు ఉందని గుంటూరు పశ్చిమ నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 52వ డివిజన్ లో పి.యస్ నగర్ లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రతికుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో వారికి వివరించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... చంద్రబాబు నిన్న బెయిల్ మీద బయటకు వస్తే తమ నాయకుడిని చూడాలన్న తపనతో లక్షలాది మంది ప్రజలు అర్ధరాత్రి వేళ కూడా ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైసీపీ కుట్రలను 53రోజుల పాటు ఎండగట్టి చంద్రబాబు కు అండగా నిలిచారన్నారు. ప్రజలందరి ఆశిస్సులతో సుప్రీం కోర్ట్ తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మర్రిపాటి శ్రీనివాస్ , మైనం లక్ష్మి నారాయణ,కసుకుర్తి హనుమంతరావు, మద్దిరాల మ్యాని,మన్నవ సుబ్బారావు,తాళ్ల వెంకటేష్ యాదవ్, రావెళ్ల వెంకటయ్య, మునగా అయ్యప్ప,మట్టు లక్ష్మయ్య, రామినేని రాజేశ్వరావు, ఆర్లయ్య, సుధీర్, దాసరి జ్యోతి, సుఖవాసి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా త్రోబాల్ జట్టుకు విజ్ఞాన్స్ విద్యార్థిని ఎంపిక



గుంటూరు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన రెండో సంవత్సరం సీఎస్ఈ (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) డిపార్ట్మెంట్కు చెందిన కిలారు భార్గవి అనే విద్యార్థిని ఆలిండియా త్రోబాల్ జట్టుకు ఎంపికైందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని బిజునూర్‌లో జరిగిన 43వ సీనియర్ నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్%--%2023 టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రదర్శనకు గాను తమ విద్యార్థి ఆలిండియా జట్టుకు ఎంపికైందని వెల్లడించారు. వచ్చే సంవత్సరం జనవరి నెలలో దుబాయ్ దేశంలో జరిగే ఇంటర్నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందని తెలియజేసారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన టౌర్నమెంట్‌లో పది రాష్ట్రాలకు చెందిన జట్లు నాలుగు రోజుల పాటు జరిగిన లీగ్ కమ్ నాకౌట్ మ్యాచ్‌లలో తమ యూనివర్సిటీకు చెందిన మొత్తం 5 గురు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీమ్ తరుపున పాల్గొని రెండో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ తరుపున తమ యూనివర్సిటీకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు కిలారు భార్గవి ( సీఎస్ఈ), కేతినేని గాయత్రి ( సీఎస్ఈ), మామిళ్లపల్లి తేజస్వి (బయోటెక్), కట్టా వైష్ణవి ( ఐటీ), మొదటి సంవత్సరంకు చెందిన శ్రీవర్షిత ఇంకుర్తి ( డీసీఎస్ఈ)లు పాల్గొన్నారని తెలియజేసారు. ఆలిండియా త్రోబాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థినితో పాటు ఆంధ్రప్రదేశ్ టీమ్ తరుపున పాల్గొని రెండో స్థానంలో నిలిచిన విద్యార్థులను వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్, కోచ్‌లు, సిబ్బంది అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాలు అధ్యక్ష కార్యద ర్శులు కమిటీ సభ్యులు బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా స్థానిక బోసు రోడ్డు లోని అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక శాసనస భ్యులు అన్నాబత్తుని శివకుమార్ , మున్సిపల్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, విచ్చేసినా రు. ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లా డుతూ ఆంధ్రులకు ప్రత్యేక మైన ఉనికి, గుర్తింపు కావాలని వీరికి ప్రత్యేక ఆత్మ గౌరవం ఉందని తెలియజేస్తూ ఆంధ్ర రాష్ట్ర అవత రణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసి మొట్టమొ దటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు కారణ భూతుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు ని స్మరించుకోవడము నివాళులర్పించడము మా కర్తవ్యం గా మా అదృష్టంగా భావిస్తున్నామని ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిన ఈ ఒక్కనాడే కాకుండా ప్రతినిత్యము ప్రతి ఆంధ్రుడు కూడా శ్రీరాములు ని స్మరించుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాదు ప్రతాప్ కుమార్ ,ఆర్యవైశ్య సంఘం నాయకులు మద్దాలి శేషాచలం ,ఆతుకూరి పూర్ణచంద్రరావు, కొల్ల గురునాథ గుప్తా ,ముప్పల శ్రీనివాస గుప్తా, తూనుగుంట్ల సుబ్బారావు, గట్ట నాగేశ్వరరావు, కర్పూరపు రఘునాథ గుప్తా, చక్క చంద్ర, నూకల ఆదిత్య,%జ.ఎ%. రమణ, నంబూరి బ్రహ్మం, పొన్నూరు భాస్కర నారాయణ రావు, కొమ్మూరి నాగకృష్ణ కుమార్, కోట కిషోర్, జయవరపు శివ వీరభద్రరావు,మాదాల పూర్ణ సాంబశివరావు లక్ష్మీనారాయణ గోనుగుంట్ల రాము మద్ది రామ కోటేశ్వరావు వెంకటేశ్వరరావు, మొదలగు ఆర్యవైశ్య నాయకులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్ లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్




గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషిచేసే ఛానల్ జీ తెలుగు. నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరంవలె 2023 సంవత్సరానికిగానూ ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించింది. మహిళల ప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్, జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రధానోత్సవం పార్ట్– 1 ప్రేక్షకులను అలరించింది. ఇక, ఈ మెగా ఈవెంట్ పార్ట్–2ను ఈఆదివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్ మాచిరాజు–రష్మీ గౌతమ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరిం చారు. ఇక, ఈ సందర్భంగా సీరియ ల్స్, జీ తెలుగు కుటుంబంపై ఆర్జీవీ ప్రశంసలు కురిపించారు. నేచురల్ హీరో నాని రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారింది. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్ కనకాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ అవార్డు వేదికపైనే జరుపుకున్నారు. వీరి ప్రేమ కథకు ప్రేక్షకులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ద్రౌపదిగా నయని నటన, రష్మీ, కావ్య కళ్యాణ్ రామ్ ల అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూతలూ గించారు. ఉత్తమ యాంకర్, ఎవర్ గ్రీన్ కపుల్, పాపులర్ మేల్ ఫేస్ వంటి అవార్డులతో పాటు మరిన్ని అవార్డులతో నటీనటులను సత్కరించింది జీ తెలుగు. సరదాగా సాగిన ఈ కార్యక్రమానికి బుల్లితెర నటీనటులతోపాటు టాలీవుడ్ తారలు, ప్రముఖులు హాజరై మరింత కళను జోడించారు. నవంబర్ 5న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే జీ కుటుంబం అవార్డ్స్ పార్ట్–2లో నైట్ ఆఫ్ గ్లిట్జ్ అండ్ గ్లామర్ ను సెలబ్రేట్ చేసుకుంది. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, సుహాస్, పాయల్ రాజ్పుత్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్యావర్ బ్రాండ్ కు అంబాసిడర్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు, నవంబర్1: భారతదేశంలో పురుషుల ఫ్యాషన్ సెలబ్రేషన్ వేరే బ్రాండ్ అనగానే అందరికి గుర్తుకువచ్చే అగ్రగామి బ్రాండ్ మాన్యావర్. అలాంటి ఈ బ్రాండ్ ఇప్పుడు తమ బ్రాండ్ అంబాసిడర్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ప్రకటించింది. ఇది పెళ్లిళ్లు మరియు పండుగల సీజన్. ఈ సీజన్ లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు కొత్త క్యాంపెయిన్ ను మాన్యావర్ మొదలుపెట్టింది. సమకాలీన భారత దేశ యొక్క స్వరూపాన్ని... ఇంకా చెప్పాలంటే దేశం యొక్క సంస్కృతి సంప్రదాయలను ప్రతిబిం బించేలా ఉంటారు రామ్ చరణ్. ఆయన ఎలా అయితే మన సంప్రదాయాలకు నిలువుటద్దంలా కన్పిస్తారో, అలాగ మాన్యావర్ కూడా అలాంటి ఆలోచనలతోనే ఎల్లప్పుడూ ముందుకు వెళు తుంటుంది. అంతేకాకుండా రామ్ చరణ్ యొక్క తేజస్సు మరియు అపారమైన ప్రజాదరణ మాన్యా వర్ యొక్క గొప్ప సాంస్కృతిక సౌందర్యం మరియు




వారసత్వానికి వినూత్న కోణాన్ని తీసుకువస్తాయి. ఈ క్యాంపెయిన్ ఫిల్మ్ తండ్రీ కొడుకుల బంధం గురించి అద్భుతంగా ఆవిష్కరించేలా ఉంటుంది. ఈ సందర్భంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ, “భారతదేశంలో పండుగ సీజన్ లో పురుషులు వేసుకునే దుస్తులు అనగానే గుర్తొచ్చే వన్ అండ్ ఓన్లీ పేరు మాన్యావర్. అలాంటి మాన్యావర్ బ్రాండ్తో అనుబంధం కలిగి ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఆవిష్కరణ, సంప్రదాయం మరియు కుటుంబ విలువలకు మాన్యావర్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. నేను కూడా అంతే. ఈ భాగస్వామ్యం నాకు చాలా ప్రత్యేకమైనది. వివాహాలు మరియు ఉత్సవాలు జరుపుకోవడం ఎల్లప్పుడూ గర్వం మరియు ఆనందాన్ని కలిగిస్తుంది. మాన్యవర్లో స్టైల్ స్టేట్మెంట్ చేయడం కంటే మెరుగైన మార్గం ఏమిటి అని అన్నారు ఆయన వేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ మోడీ మాట్లాడుతూ... “రామ్ చరణ్ను మాన్యావర్ కుటుంబానికి స్వాగతించడం మాకు గౌరవంగా ఉంది. భారతదేశ ప్రేక్షకుల్లో ఆయనకున్న క్రేజ్, చరిష్మా, ఆకర్షణ మరియు గ్లోబల్ అప్పీల్ మాన్యావర్ డ్రెస్సింగ్ యొక్క దృష్టితో సంపూర్ణంగా సరిపోతాయి. రామ్ చరణ్, మా ప్రేక్షకులతో నిష్కళంకమైన అనుబంధాన్ని కలిగి ఉంటాడని మేము విశ్వసిస్తున్నాము” అని అన్నారు.

## లాలుపురంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



లాలుపురం (గుంటూరు రూరల్) మేజర్ న్యూస్: గుంటూరు శివారు లాలుపురం గ్రామంలోని జనసేన పార్టీ కార్యాలయంలో అమరజీవి స్వర్గీయ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . దేశబాషల సమున్నతకి ఆత్మబలిదానం గావించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారని, అలానే 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించడంలో పొట్టి శ్రీరాములు కీలక పాత్ర పోషించినారని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య అన్నారు. పార్టీ కార్యాలయం ఇన్చార్జి కాటూరి శ్రీనివాసరావు (మాష్టారు), గుంటూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కి రవికుమార్, లాలుపురం జనసేన పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీహరి, గ్రామ కార్యదర్శి ఆదూరి శివప్రసాద్, మరియు జనసైనికులు సూదాబత్తుల శివయ్య, సజ్జలు రవికుమార్ , ప్రతివాడ వీరయ్య, విష్ణుమెలకల రాంబాబు (ఆటో) , శృంగారపు భాస్కరరావు, తన్నీరు రాము, తన్నీరు వాసుదేవరావు , కారుమంచి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.